నూకాంబిక ఆలయ నిర్మాణానికి 'బొడ్డేడ' రూ.లక్ష విరాళం అందజేత

విశాలాంధ్ర-మునగపాక : మండలంలో చూచుకొండ గ్రామంలో వెలసిన శ్రీనూకాంబిక అమ్మవారి వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూకాంబిక అమ్మవారి ఆలయం నిర్మాణం అభివృద్ధికి తనవంతు సాయంగా లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి సూరిఅప్పారావు,ఆదారి కృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీ-4 సర్వేకు సహకరించండి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కే కోటపాడు : వచ్చే ఐదేళ్లలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ 4 సర్వే చేపట్టిందని స్థానిక ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. శనివారం ఈ మండలం చంద్రయ్యపేటలో పీ 4 సర్వేను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం , జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయాలన్నదే ఈ సర్వే ఉద్దేశ్యం అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి సర్వే చేయడం ద్వారా పేదల అవసరాల ను గుర్తించి వారి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు ఈసర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈనెల 28వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు , అనర్హుల తొలగింపు వంటి అంశాలకు ఈ సర్వేకు ఎటువంటి సంబంధం లేదని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంను యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రజలకు మరింత సమర్ధవంతంగా అమలుచేసే నిమిత్తం జిల్లాలోని కలెక్టరు కార్యాలయంతో పాటు, డివిజను, మండల, మున్సిపల్ కార్యాలయాలలో మరియు గ్రామ సచివాలయాలలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సోమవారం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు తమ సమీప రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మండల తహశీల్దార్, మునిసిపాలిటీ కార్యాలయంలతోపాటు గ్రామ సచివాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొనవచ్చునని కలెక్టర్ తెలిపారు.

అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవో మౌక్తికకు బెస్ట్ అవార్డు

విశాలాంధ్ర-సబ్బవరం : అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ రైతులతో పనిచేస్తున్న కార్యక్రమాలను గుర్తించి అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ విభాగంలో అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సీ.ఈ.ఓ కుమారి కందర్ప లక్ష్మీ నీరజ మౌక్తికకు జిల్లాలోని బెస్ట్ సి ఈ ఓ ఇన్ లీడింగ్ ఎఫ్ పి ఓ అవార్డు లభించినట్లు జాగృతి ఎం డి కందర్ప సుజాత తెలిపారు. ఈ అవార్డును అనకాపల్లి పెంటకోట కన్వెంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ విజయ కృష్ణన్ చేతులమీదుగా అందుకున్నట్లు తెలిపారు. జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ జి. ప్రభాకర్ అగ్రికల్చర్ ఆఫీసర్ మోహనరావులు అమృత ఫల రైతు ఉత్పత్తిదారులు చేసిన కార్యక్రమాలు గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఈ అవార్డు ను ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొల్లి రవీంద్ర, అనకాపల్లి ఎం. పి, సీ.ఎం రమేష్ , అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

22 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు

విశాలాంధ్ర-గొలుగొండ : ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా మైదాన ప్రాంతానికి స్కూటీపై తరలిస్తున్న గంజాయి తో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని కృష్ణదేవి పేట ఎస్ఐ వై తారకేశ్వరరావు శనివారం తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి బెంగళూరుకు 22 కేజీల గంజాయితో జీకే వీధి మండలం లక్కవరపేట గ్రామానికి చెందిన కంకిపాటి రామలింగం పడాల్, అనంతపూర్ జిల్లా పెట్ల కుంటపల్లి గ్రామానికి చెందిన టీ మనోహర్ ఇద్దరు ముద్దాయిలు తుని వరకు స్కూటీపై తరలించి అక్కడ నుండి ట్రైన్ లో గంజాయిని బెంగళూరుకు తరలించేందుకు వస్తుండగా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామం సాయిబాబా గుడి వద్ద పట్టుకోవడం జరిగిందని తెలిపారు వారి వద్ద నుండి 22 కేజీల గంజాయితో పాటు స్కూటీ మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అయితే పీ మనోహర్ అనే ముద్దాయిపై గతంలో నాలుగు గంజాయి కేసుల్లో నిందితుడిగా వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యి ఉన్నాయని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

ప్రతిభ కనబరిచిన మహిళా పోలీసులకు "ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-అనకాపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎం. జాహ్నవి, మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీమతి కె.అనంతలక్ష్మి వారి ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం, పెంటకోట కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విధులలో ప్రతిభ కనబరిచిన మహిళా పోలీసు అధికారులకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీ.ఎం.రమేష్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులకు పురస్కారాలు అందజేశారు. విశేష సేవలు అందించిన 8 మంది మహిళా పోలీసులకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేయడం గర్వకారణంగా నిలిచిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. వీరిలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, అనకాపల్లి టౌన్ ఏఎస్సై ఆర్.లత, అచ్యుతాపురం పిసి బి.లక్ష్మి, రాంబిల్లి పిసి డి.సౌజన్య, కసింకోట పిసి బి.జయలక్ష్మి, నర్సీపట్నం టౌన్ పిసి ఎస్.జ్యోతి , పి.సి.ఆర్ పిసిలు జి.వి.సంధ్య, ఏ.రామలక్ష్మి ఉన్నారు.

పాయకరావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో మండలంలో పనిచేస్తున్న మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. పట్టణంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి. అప్పన్న, ఎస్సై పురుషోత్తం, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి, ఎంపీడీవో జయప్రకాశరావు, సూపరిండెంట్ సిహెచ్.ఆర్.కె. వర్మ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కనోస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయప్రసాద్, మరియన్న, అలెక్సిస, సంతాన, జాన్, వేణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల : మహిళకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మాడుగుల మండలం శంకరం పంచాయతీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఇరటా నరసింహమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మహిళలకు అనేక వాగ్దానాలు సంక్షేమ పథకాలు స్కీములు అమలు చేస్తామని చెప్పిందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 18 సంవత్సరాలు నిండిన మహిళకు నెలకి రూ.1500, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు ఇస్తామని హామీలు ఇచ్చారని, ఆ హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి దేవుడమ్మ. సొలం దేవుడమ్మ, కాసిన ఎర్రయమ్మ. సోలం చిన్నమ్మలు. తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువుల విషయంలో చులకన వద్దు

- గంజాయిని ప్రోత్సహించే వారు ఏ పార్టీలో ఉన్న శిక్షించాలి
- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : ఇప్పటికీ చాలా గ్రామాల్లో ఆడపిల్లల చదువు విషయంలో చులకన భావన ఉందని అలాంటి ఆలోచనలను పక్కన పెట్టి ఆడపిల్లలను చదువుకునేందుకు ప్రోత్సహించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక కన్వెన్షను హాలు నందు మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అబ్కారీ,భూగర్భగనుల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తున్నారని, ప్రస్తుతం జిల్లాను విజయపథంలో నడిపించేది మహిళా అధికారులేనని కొనియాడారు. ప్రతి జిల్లా అధికారులు ఇదేవిధంగా పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధికి తిరుగుండదన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం సహాయం సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సంఘాలు బలోపేతమై ప్రభుత్వం నుండి సహాయం కోరకుండా ప్రభుత్వానికే అప్పు ఇచ్చే స్థాయికి ఎదగాలని తెలిపారు. తండ్రికి కుమారుడే కాదు కుమార్తె కూడా వారసురాలే అని నిర్ణయించి మహిళలకు సమానహక్కులు కల్పించిన మహామనిషి దివంగత ఎన్.టి.రామారావు అని వారితో కలిసి పనిచేయడం తమ పూర్వజన్మ అదృష్టమని శాసనసభాపతి తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, గంజాయి వ్యాపారం చేస్తున్నవారిని పార్టీలకతీతంగా కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంటును కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ. మహిళలు వారి హక్కులు కోసం అనేక పోరాటాలు, త్యాగాలు అనంతరం 1911 మార్చి 8న మహిళా దినోత్సవంగా సాధించుకున్నారని తెలిపారు. 2025 సంత్సరానికి 'మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన పదవులు' థీమ్ గా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో కుటుంబాన్ని తీర్చిదిద్దేది మహిళేనని ఆయన తెలిపారు. మహిళలకు విద్యాఅవకాశాలు కల్పిస్తూ దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ప్రత్యేకంగా పద్మావతి మహిళా కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా దివంగత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో ఉపాధిపొందడమే కాకుండా యూనిట్లు ఏర్పాటుచేసి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. యూనిట్లు స్థాపనకు జిల్లాలో కోడూరు వద్ద 30 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, ఎవరైనా యూనిట్లు స్థాపనకు ముందుకు వస్తే వారికి రటన్ టాటా ఇన్నొవేషను వారిచే శిక్షణ అందించి, వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రానికి ఆదర్శంగా జిల్లాను విజయ పథంలో నడిపిస్తున్న మహిళా అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పటికి, సమాజంలో 50శాతం గల మహిళలు వారి శక్తి సామర్థ్యాలను వినియోగించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రపంచ మహిళా దినోత్సవం సంధర్భంగా వివిధ శాఖల ద్వారా మహిళలకు రుణాలు, ఆస్తులు పంపిణీ చేసారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో వివిధ శాఖలనుండి ఎంపికచేసిన ఉత్తమ మహిళలను సత్కరించారు. కలెక్టరు విజయకృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హాపార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి మాట్లాడారు. కార్యక్రమంలో ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎ.పి.గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ ఎమ్.సురేంద్ర, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి.కుమార్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె.శచీదేవి, మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కూటమిగా ఉంటేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

- మహిళలు తమ ఉనికిని కాపాడుకోవాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

విశాలాంధ్ర-అనకాపల్లి : కూటమితోనే ఈ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని కూటమి ఎప్పుడు కలిసే ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహ సభలో ఆయన మాట్లాడుతూ. సభకు హాజరైన జనసేన పార్టీ వీర మహిళలకు మహిళా దినోత్సవ అభినందనలు తెలుపుతూ హాజరైన వీర మహిళలకు సాల్వాతో సత్కరించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి మీ ఉనికిని కాపాడుకోవాలి ఎందుకంటే మీరు వీర మహిళలు అని తెలుపుతూ సభకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.14 లో జరగబోయే ఆవిర్భావ దినోత్సవం, హెూలీ పండుగ చేసుకోవాలని భగవంతుడు నిర్ణయించినట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు కాకుండా దేశ ప్రయోజనాలు కూడా బాగుపడ్డాయి అని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండేందుకు కృషి చేసిన పవన్ కళ్యాణ్కి నారా చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో సరిగ్గా పూర్తికాని పోలవరం ప్రాజెక్ట్ పనిని మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి బడ్జెట్ లోనే 12,500 కోట్లు కేటాయించినందుకు అభినంద నలు తెలిపారు. రాజధాని అమరావతికి మొదటగా ప్రభుత్వ బడ్జెట్ నుంచి 1500 కోట్లు కేటాయించగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మరొక 1500 కోట్లు అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటిగా గ్రామాల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయంటే దానికి కారణం పవన్ కళ్యాణ్ అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే మూడు వేల కిలోమీటర్ల రోడ్లను వేయడం జరిగిందన్నారు.దేశంలో రాజకీయ చరిత్రలో ఏ ఉప ముఖ్యమంత్రి కూడా పంచాయతీ శాఖ గ్రామీణ శాఖ వంటి శాఖలు పవన్ కళ్యాణ్ తప్ప ఇంకా ఏ నాయకులు తీసుకోలేదని ఆ బాధ్యతని తన భుజాల మీద వేసుకొని కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో బలమైన నాయకత్వం ఉండటంవల్లే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతున్నాయి. నక్కపల్లిని ఫార్మా సెజ్‌గా చేసేందుకు కేంద్రం 2 లక్షల కోట్లను కేటాయించేందుకు ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ ని 7 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగి ఉండేలా నిర్మాణం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం ని ఐటీ సెజ్ గా తీర్చిదిద్దే విధంగా ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టిసిఎస్ , గూగుల్ , మైక్రోసాఫ్ట్ వంటి మల్టీ నేషనల్ కంపెనీస్ తో మాట్లాడి తొందర్లోనే విశాఖపట్నం కి వచ్చేలా యువతకి ఉపాధి అవకాశాలు కలిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలో అతి తొందరలోనే మెట్రో రైల్ సదుపాయం వస్తుందని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా మే నెల నుంచి తల్లికి వందనం అర్హులైన ప్రతి ఒక్కరికి 15000 , అన్నదాత సుఖీభవ 20000 మూడు తపాలాలుగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా 14 న జరగబోయే జనసేన ఆవిర్భవ సభ పాంప్లెట్ ని ఆవిష్కరించారు.14 నుంచి ఉగాది పండుగ మొదలైందని తెలియజేస్తూ 13న సాయంత్రం మూడు గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 14న ప్రతి గ్రామాల్లోని ప్రతి వార్డులోనూ పార్టీ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. చిత్రాడలో జరగబోయే ఆవిర్భావ సభకి రిసెప్షన్ కమిటీ, ఫుడ్ కమిటీ బస్ ఇన్చార్జెస్ ని వెయ్యాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు గాజువాక జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావుని చిత్రపటం బహుకరించి సాల్వాతో సత్కరించారు.

11న జిల్లాస్థాయి గుర్రం పందాలు పోటీలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ పరదేశీమాంబ పండగ మహోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేది మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి అమ్మవారి గుడి ఆవరణలో జిల్లా స్థాయి గుర్రం పందాల పోటీలు నిర్వహించినున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ఇవ్వబడునని తెలిపారు. అలాగే ఈ పోటీలో పాల్గొన్న వారికి రవాణా ఖర్చులు నిమిత్తం 1000 రూపాయలు ఇవ్వబడునని తెలిపారు. ఈ సందర్భంగా గుర్రపు పందాలు పోటీల కు స్థలం ఏర్పాట్లను ఎంపీటీసీ బోకం బాలకృష్ణ (బాలు) వైఎస్ఆర్సిపి మండల యువజన విభాగ అధ్యక్షుడు బోకం శ్రావణ్ కుమార్ ,బోకం శ్రీనివాసరావు(కాసుబాబు) , బోకం. శేషగిరిరావు పరిశీలించారు.

వమ్మవరంలో నీతి ఆయోగ్ బృందం పర్యటన

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో వమ్మవరం గ్రామంలోని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే నీతి ఆయోగ్ కు సంబంధించి బృందం సర్వే చేశారు. శనివారం గ్రామంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న పథకాలపై పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ,గ్రామ సడక్ యోజన, రూరల్ లైవ్లి హుడ్ మిషన్ ప్రధానమంత్రి గ్రామ స్వరాజ్ అభియాన్, జాతీయ సామాజిక భద్రత పెన్షన్ స్కీమ్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తదితర పథకాల అమలపై సర్వే బృందాలు విడివిడిగా తిరిగి లబ్ధిదారుల నుంచి తెలుసుకున్న విషయాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారు అనంతరము గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఓ సత్యనారాయణ సంబోధి రీసెర్చ్ బృందం సభ్యులు వికాస్ మల్కర్, సంధ్యారాణి, భానుచందర్, లోకేష్, లక్ష్మి, సంధ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎరకయ్య, వెలుగు ఏపీఎం శివప్రసాద్, హౌసింగ్ ఎఈ యోగేంద్ర, సర్పంచ్ పాలపర్తి పాపారావు, ఎంపీటీసీ బలం సూరిబాబు, టీడిపి యువ నాయకుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

రెల్లి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రం శెట్టి అప్పన్నబాబు

విశాలాంధ్ర-గొలుగొండ : అర్థ బలం అంగ బలం రాజకీయ బలం పరిపూర్ణంగా ఉన్న కులాలకు రిజర్వేషన్లో ప్రయోజనం చేకూర్చి సమాజంలో అట్టడుగున ఉన్న రెల్లి సామాజిక వర్గానికి ప్రభుత్వాలు తీరని అన్యాయాలు చేస్తున్నాయని ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా రెల్లి సంఘం అధ్యక్షుడు ఎర్రంశెట్టి అప్పన బాబు డిమాండ్ చేశారు. శనివారం గొలుగొండ మండలం ఏ ఎల్ పురం లో గ్రామంలో రెల్లి గర్జన పేరుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రంశెట్టి అప్పన్న బాబు మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించినప్పటి నుండి రాజ్యాంగం కల్పించిన 15 రిజర్వేషన్ ను మాలలు, మాదిగలు అనుభవించారు తప్పితే రెల్లి కులస్తులకు అన్యాయం జరిగిందన్నారు. రెల్లి కులస్తులు జీవనోపాధి నిమిత్తం పండ్ల తోటలు వివిధ పనుల్లో ఉండిపోవడంతో తమకు తీరని అన్యాయం జరిగిందని వ్యాఖ్యానించారు.. అదేవిధంగా చట్ట సభల్లో మాలలు,మాదిగలు ఉన్నందున వారి పక్షాన మాట్లాడుతున్నారని అట్టడుగున ఉన్న తమ రెల్లి కులస్తులు చట్ట సభల్లో లేకపోవడమే తమకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెల్లి కులస్తులకు ఒక్క శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం అన్యాయమని ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎన్నికల్లో రెల్లి కులస్తుల పక్షాన నిలుస్తానని వాగ్దానం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘం పెద్దలు మజ్జి సత్యనారాయణ, బంగారు కృష్ణ, బంగారు లక్ష్మీనారాయణ, మజ్జి శివ, బంగారు శ్రీను, భూపతి చిన్న, బంగారు శేఖర్, ఎర్రంశెట్టి కుమారు, లోవరాజు రెల్లి సంఘం యువకులు పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీవారి వార్షిక కళ్యాణోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నక్కపల్లి : ఉత్తరాంధ్ర పుణ్య క్షేత్రమైన ఉపమాక అగ్రహారంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తం గా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలు ఈనెల 9 (ఆదివారం)నుండి ప్రారంభమై 17 (సోమవారం) రాత్రి శ్రీ పుష్పయాగోత్సవం (పవళింపు సేవ) మూడవరోజు కార్యక్రమంతో ముగుస్తాయి. దీనికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో తొమ్మిదవ తేదీ సాయంత్రం ఆలయంలో ముందుగా విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్ వరుణ, కంకణధారణ, నీరాజన మంత్రపుష్పాలు నిర్వహించడం జరుగుతుంది. తదుపరి శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అదిష్ఠింపచేసి గ్రామ ఉత్తర ఈశాన్య ప్రాంతంలో మృత్సంగ్రహణం కార్యక్రమం నిర్వహించి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం ఆలయంలో నిత్య సేవాకాలములు, ప్రసాద నివేదనలు, తీర్థగోష్ఠి పూర్తి చేసిన తరువాత శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను అశ్వవాహనంపై వేంచేపు చేసి స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం స్వామివారి వార్షిక కళ్యాణ మంటపం లో స్వామివారిని వేంచేపు చేసి అంకురార్పణ, యోగీశ్వర మండపం, వాస్తుమండవం, కుంభ ఆవాహనలతో చతుస్థాన అర్చనలు తరువాత గరుడ ప్రాణ ప్రతిష్ట, అగ్ని ప్రాణ ప్రతిష్ట, గరుడప్పాలు నివేదనలు తీర్థగోష్ఠి తో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి అవుతాయి. 10,11,12,13,14,15,16 నిత్య ఆరాధనలు, నిత్య పూజలతో పాటు 17వ తేదీ ముగింపు రోజు ఆలయంలో ఉదయం సాయంత్రం నిత్య ఆరాధనలు, నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయి. రాత్రి నిత్య సేవాకాలములు, విశేష ప్రసాద నివేదనలు తీర్థగోష్ఠి భక్తులందరికీ ప్రసాద వినియోగం నిర్వహించడం జరుగుతుంది. దీనితో స్వామి వారి ఆలయంలో నిర్వహించే వార్షిక కళ్యాణ మహోత్సవాలు పరిపూర్ణమవుతాయి. కాగా ఈనెల 28వ వరకూ స్వామివారి జాతర ఉన్నందున స్వామి వారి ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకూ భక్తులందరికీ సర్వదర్శనాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్ , అన్నమాచార్య ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకూ కోలాటాలు, భజనలు, అన్నమయ్య సంకీర్తనలు, హరికథలు, పురాణ ప్రవచనాలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ఆలయ వర్గాలు తెలిపాయి.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం కస్పా జగన్నాధపురం గ్రామం పుట్ట వరలక్ష్మి వైద్యం నిమిత్తము 1,62,000, స్వర్గీయులు ఎండపల్లి చిన్న ఆచారి వైద్యం నిమిత్తం 1,53,930 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శనివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కూటమి సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కర్రి సంతోష్‌కుమార్, బీసెట్టి విజయలక్ష్మి, బూత్ ఇన్‌చార్జులు మద్దాల ప్రసాద్, కొట్యాడ రఘుకుమార్, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు కాళ్ళ హరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు రాపేట బలరాం, శ్రీనాధు శేఖర్, కాళ్ల అనిల్ పాల్గొన్నారు.

ఆత్మీయ సభాస్థలి పరిశీలన

విశాలాంధ్ర-నక్కపల్లి : ఈనెల 10వ తేదీన గోడిచర్ల గ్రామంలో జరగబోయే ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశ సభ సంబంధించి పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పదవ ఆవిర్భవ దినోత్సవం విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ మేరకు సోమవారం జరిగే ఆత్మీయ సమావేశానికి సభకు ప్రతి ఒక్క జన సైనికుడు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఇంచార్జ్ గెద్దం బుజ్జి, తోట నగేష్ నీటి కాలువ అధ్యక్షులు గెద్దం చైతన్య గెద్దం ఆకాష్ నాలుగు జనసేన మండలాల అధ్యక్షులు వెలగా సుధాకర్, యగదాసు నానాజి, వప్పల శివ, సింగంపల్లి శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు జగ్గన్నదొర నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు తుమ్మల శ్యామ్, తమ్మల గణేష్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అని రంగాల్లో ముందుండాలి

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నాతవరం : భారతదేశంలో స్త్రీకి ఉన్న ప్రాధన్యత చాలా గొప్పది... అమ్మ అనే పిలుపు కేవలం పేగుబంధంతో సంబంధం లేకుండా, ప్రతి మాతృమూర్తిని ఆప్యాయంగా పిలిచే పలకరింపు... ఇది కేవలం మనవారికే చెల్లుతుంది. భారతీయులందరూ నా సోదర, సోదరి సమానులు అని ప్రతిజ్ఞ చేస్తాం.... స్వామి వివేకానంద అమెరికాలో, చికాగోలో ఇచ్చిన ఇలాంటి ఉపన్యాసానికి విశేష స్పందన తెచ్చింది కూడా మన దేశ సంస్కృతే..... మరి అలాంటి భారత దేశం పాశ్చాత్త సంస్కృతితో ఎంగిలిపడి, ఇక్కడి మానవ కదలికల్లో పలు ప్రేరణలకు ఆజ్యం పోసిందా...? నిజానికి స్త్రీ గౌరవింపబడుతుందా? ప్రపంచ మహిళ దినోత్సవం అనగానే ప్రతి ఒక్కరూ సంబరాలు చేయడం, శుభాకాంక్షలు తెలియజేయడం మనం చూస్తున్నాం, నిజానికి ఇవేనా వారిపట్ల మనం చూపే గౌరవానికి కొలమానాలు? అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ధైర్యముగా తిరిగినపుడే అసలైన స్వాతంత్ర్యం అని ఎం. కె. గాంధీ గారు చెప్పారు. అర్ధరాత్రి దేశ రాజధాని లో నిర్భయ అత్యంత దారుణమైన హత్యాచారానికి గురైన ఘటన కళ్ళముందే తచ్చాడుతుంది. మన రాష్ట్ర రాజధానిలో దిశ (రెడ్డి) మరియు ఆదిలాబాద్ అడవుల్లో టేకు లిలి (దళిత మహిళ) ఇలా ఎన్నో హత్యాచారాలను చూశాం , చూస్తూనే ఉన్నాం. రెండు వర్గాల, మతాల మధ్య విద్వేషణలు చెలరేగినప్పుడల్ల జరిగే అల్లరి మూకల దాడుల్లో మానప్రాణాలు పోగొట్టుకున్న స్త్రీలెందరో.... కాశ్మీరీ పండిట్లు కావొచ్చు, గోద్రా అల్లర్లలో ముస్లిం మహిళలు కావొచ్చు, ఈ మధ్య మణిపూర్ అల్లర్లలో దేశాన్ని రక్షించడానికి వెళ్లిన సైనికుడి భార్యను , ఇతర మహిళలను నగ్నంగా ఊరేగించడం లాంటివి హృదయ విధారకమైన ఘటనలు... మరి కేవలం నిరక్షరాస్యులు , పోకిరీలు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడ్తున్నారా అంటే.... గుట్టు చప్పుడుకాని లొట్టలు వేసే పురుషపుంగవులు ఎందరో ఉన్నారు.... అత్యున్నత పదవుల్లో కొనసాగుతూ అధికారం ఉందనే అహంకారంతో తమ కింది స్థాయి ఉద్యోగులను లోలోపల మానసిక హింసలకు గురిచేస్తూ , సహకరించకపోతే తీవ్ర పని భారం వేస్తూ, కఠినంగా వ్యవహరిస్తున్న బాస్లు బోలెడున్నారు. దాదాపు ప్రతి రంగంలో ప్రతి మహిళ ఏదోక రోజు ఎవరో ఒకరితో ఇలాంటి పరిస్థితి ఎదుర్కునే ఉంటుంది. అయినా బయటకు చెప్పుకోలేని, ఉద్యోగం మానేయలేని పరిస్థితి, చివరికి న్యాయం చెప్పే న్యాయస్థానాలు వీటికి అతీతం కాదు. ఉత్తర ప్రదేశ్ లోని జిల్లా మహిళా న్యాయమూర్తి , హైకోర్టు న్యాయమూర్తి వేధింపులు భరించలేక సానుభూతి మరణం కి దరఖాస్తు పెట్టుకోడం చాలా బాధాకరం. దేశ ప్రధాన న్యాయమూర్తిపై అభియోగాలు మోపడం చాలా కష్ట సాధ్యం. అలాంటిది ధైర్యం చేసి ఒక మహిళ చేసినప్పటికీ , వాటిని తనకున్న విశిష్ట అధికారంతో తానే నిర్ణేతగా వ్యవహరించడం ఆ సమయంలో పెను వివాదానికి దారి తీసింది.... ఎన్ని చట్టాలు, మహిళ పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల్లో మహిళ ఫిర్యాదు కేంద్రాలు తీసుకొచ్చిన మహిళల రక్షణ ప్రశ్నార్థకంగానే ఉంది. మరి ఎలాంటి చర్యలు మహిళలకు రక్షణ మరియు గౌరవాన్ని ఇస్తాయి....? ఒకప్పటితో పోలిస్తే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళ సాధికారత సాధిస్తున్నారు. దేశ ప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి)గా ప్రతిభ పాటిల్, ద్రౌపది ముర్ము గార్లు, లోక్ సభ మహిళ స్పీకర్ గా మీరా కుమారి గారు, ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ గారు.. పదవులు చేపట్టారు. ఇతర రంగాల్లో అత్యున్నత పదవులు అధిరోహిస్తున్నారు... ప్రపంచ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి పేరు తెస్తున్నారు.... అలాంటి శక్తి కలిగిన మహిళలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. నిర్భయంగా బయటికి వచ్చి తమ కష్ట నష్టాలను తెలియజేయగలిగినపుడే కొంతవరకు మార్పు తీసుకురాగలరు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సమాన భాగస్వాములుగా వ్యవహరిస్తు తమవంతు బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తే చాలు... ఎందుకంటే ప్రతి బాలుడికి జన్మనిచ్చి పెంచేది కూడా మహిళనే

సబ్బవరం : మహిళా అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి చెందుతుందని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్

సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవో పి. పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని చెప్పటానికి అతిశయోక్తి కాదని ఆమె స్పష్టం చేశారు.ఒకప్పుడు వంటిళ్లకే పరిమితమైన మహిళలు ఈరోజు అంతరిక్షంలోకి వెళ్లిన సందర్భాలను ఆమె గుర్తు చేశారు.ఒక ప్రక్క కుటుంబ పరిస్థితులతో పాటు మరో ప్రక్క దేశ రాజకీయ పరిస్థితులను శాసించే దిశగా మహిళలు దూసుకుపోతున్నారన్నారు.ఎక్కడ స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు పూజింపబడతారని తద్వారా సుఖ సౌఖ్యాలు అనుభవిస్తారని ఎంపీపీ స్పష్టం చేశారు. కాబట్టి సమాజంలో మహిళలపై జరిగే అకృత్యాలను ఎండగట్టి మహిళ గౌరవించే రోజు రావాలని ఆమె కోరారు. అనంతరం ఆరిపాక గ్రామానికి చెందిన ఎస్.హెచ్.జి గ్రూప్ కు చెందిన సుదల ఉమాదేవి అనే మహిళ నెట్ సెంటర్ ద్వారా నెలకు 22,000 రూపాయలు తో సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ ఆఫీసర్ హరిణి, ఎం.ఎం.ఎస్ అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి రాజేశ్వరి, ఏ.పీ .ఎమ్ శ్రీనివాసరావు, ఏవో కె.శివప్రసాద్ నారాయణరావు, మహిళా ప్రతినిధులు, వివిధ కార్యాలయాల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళా ప్రగతికి విద్య ప్రధాన కారణం అని, కాబట్టి అందరూ కుటుంబ విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని కోరారు.మహిళా హక్కులను సరైన పద్ధతిలో చట్టపరంగా పొందాలని భారతదేశ అభివృద్ధిలో మహిళలు క్రియాశీలకంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.. దీనికి ప్రత్యేకమైన ఉదాహరణగా తాను కష్టపడి చదివి సైంటిస్ట్ స్థాయికి ఎదిగానని, అలాగే మన కళాశాల బోటనీ విద్యార్థి పండూరి.జయలక్ష్మి జాతీయస్థాయిలో యోగ అనే క్రీడలో అనేక పథకాలు సాధించిందని, కబడ్డీ, అనేక క్రీడల్లో మహిళలు ఉన్నతరంగాల్లో మన కళాశాల నుంచే ఉన్నారని వీరి నుంచి స్ఫూర్తిగా మిగతావారు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తధానంతర కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారు ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ బి.లక్ష్మి , వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్, జాతీయ సేవా సమితి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ : మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని మాస్టర్ ఆఫ్ ట్రైనర్ వేచలపు ప్రసాద్ అన్నారు మండలంలో బైలుపూడి గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు బైలపూడి గ్రామం ఫ్రెండ్లీ ఉమెన్ అవార్డు రావడం సంతోషకరమన్నారు అనంతరం డ్వాక్రా రుణాల మంజూరు పత్రాలను ఎంపీపీ జయమ్మ సర్పంచ్ గంగతల్లి ఎంపీటీసీ నాగరత్నం చేతులమీదగా మహిళలలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం కనకమ్మ మండల పరిషత్తు సూపర్డెంట్ కెవిజె శ్రీనివాసరావు వెలుగు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీడికాడ : మండల కేంద్రంలోని స్వాతి మాక్స్ ఆధ్వర్యంలో శనివారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి సందర్భంగా సంస్థ అధ్యక్షరాలు పాత్రిని రాముడమ్మ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి స్వాతి మ్యాక్స్ సంస్థను స్థాపించడం జరిగింది అన్నారు సంస్థలో మహిళలు పొదుపు చేయడం వల్ల ఆర్థికంగా లాభం పోతున్నారు అన్నారు ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్ మాజీ సర్పంచ్ గండి లక్ష్మి సంస్థ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని దేవిపురంలో శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి

పీఠంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో దేశ విదేశీయుల మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం లో యూకే నుండి వచ్చి హాజరైన లోయెల్లా , అంతర్మ , దేవిపురం నుండి అనేక మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలు జీవితంలో మహిళగా జన్మించడం ఒక అద్భుత వరమని తెలుపుతూ దేవీపురం వ్యవస్థాపకులు గురుపరంపర ఈ విషయాన్ని ఆచరణాత్మకంగా గా చూపారని ఆనందం గా గుర్తు చేసుకున్నారు. తమ తమ జీవితాలటు బాటు సబ్బవరం పరవాడ, కోటపాడు, పెందుర్తి, మొదలుగాగల అనేక గ్రామాల మహిళలకు ఒక దిశా నిర్దేశం చేసిన పొదుపు పరపతి అలవాటు చేసి జాగృతి మ్యాక్స్ అనే జిల్లాకే ప్రప్రథమ పొదుపు పరపతి సంస్థను నెలకొల్పి న దేవీపురం గురుపరంపర ముందుచూపు అనేక మంది జీవితాలను బాగుచేసిందని తెలిపారు.మహిళకు ఇచ్చిన ప్రాముఖ్యత లో భాగంగానే ఇక్కడ దేవీపురాన్ని మహిళా పూజారులే ఆధ్వర్యం వహించి ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.దాన్ని మరింత సమర్ధవంతంగా ముందుకు నడపడానికి అమృత కన్యా గురుకులాన్ని స్థాపించి మన రాష్ట్రానికి మంచి పేరు తేవగల భావి మహిళలను తీర్చిదిద్దుతున్నామని దేవీపురం గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ తెలిపారు. దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ శ్రీ విద్యా ట్రస్ట్ కార్యదర్శి కందర్ప రమ పర్యవేక్షణలో నిర్వహించారు.

మాకవరపాలెం : స్థానిక అవంతి కళాశాలలో శనివారం అంతర్జాతీయ

మహిళా దినోత్సవ వేడుకలు మరియు యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రెడ్ క్రాస్ సొసైటీ విశాఖపట్నం జిల్లా సెక్రటరీ పి.రవికుమార్, రెడ్ క్రాస్ సోసిటీ విశాఖ జిల్లా సమన్వయ కర్త మొహ్మద్ రెహ్మతుల్లా మరియు కళాశాల ప్రినిసిపాల్ డా.సి.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఆర్.ప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅథిదులు జ్యోతిప్రజ్వలన అనంతరం ప్రార్ధనా గీతంతో ప్రారంభించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ విశాఖపట్నం జిల్లా సెక్రటరీ పి. రవి కుమార్ మాట్లాడుతూ మహిళలకు పురుషులతో పోల్చితే ఇతరులను ప్రేమించే గుణం, త్యాగం, మరియు సేవ దృక్పధం ఎక్కువగా ఉంటుందని ఓర్పు సహనంతో కుటుంబాన్ని నడిపిస్తారు కావున మహిళల పట్ల గౌరవం మెలగాలని కోరారు. రెడ్ క్రాస్ సోసిటీ ద్వారా ఉచిత వైద్యం, మందులు వంటి ఎన్నో సేవలు అందిస్తున్నామని, ప్రమాదంలో గాయపడి రక్తం అవసరమైన వారికి దాతలునుంచి సేకరించిన రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడుతున్నాం అలాగే సాధ్యమైతే ప్రతీ ఒక్కరు రక్త దానం చేయాలనీ కోరారు. రెడ్ క్రాస్ సోసిటీ విశాఖ జిల్లా సమన్వయ కర్త మొహ్మద్ రెహ్మతుల్లా మాట్లాడుతూ రెడ్ క్రాస్ సోసిటీ స్విట్జర్లాండ్ దేశం జెనీవా పట్టణం లో మొట్ట మొదటిగా స్థాపించారని తెలిపారు. ప్రమాదంలో గాయాల పాలైన వారికి ప్రధమ చికిత్స అందించే ఉద్దేశంతో స్థాపించిన ఈ సేవ సంస్థ అనంతరం సహజ సిద్ధంగా సంభవించే విపత్తులు సమయంలో సేవలందించడం, వైద్యం వంటి ఎన్నో సేవలకు విస్తరింప జేసింది. అలాగే విశాఖపట్నం లో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రమాద సమయంలో రక్తం అందించి ప్రాణాలు కాపాడుతుంది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. మోహన్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రెడ్ క్రాస్ సోసిటీ సివ యూనిట్ ను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఏదైనా ప్రమాదం సంభవించినపుడు ప్రమాద తీవ్రతను నివారించే విధంగా తక్షణం వారిని ఎలా కాపాడాలో మనలో చాలా మందికి తెలీదు ఆయా సందర్భాలలో ఏమి చేయాలో రెడ్ క్రాస్ వారు శిక్షణ ఇస్తారు తద్వారా బాధితులు ప్రాణ హాని నుండి బయట పడతారు. ఏ రెడ్ క్రాస్ యూనిట్ లో స్వచందంగా పాల్గొని సమాజసేవలో పాల్గొనాలని కోరారు. డా.ఆర్. ప్రసాద్ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ అంటే సాధారణ సంస్థ కాదని మనిషిలోని సేవా దృక్పథాన్ని ప్రేరేపించి సమాజానికి వివిధ సేవలందించే సంస్థగా పేర్కొన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సోసిటీ విశాఖ జిల్లా సమన్వయ కర్త మొహ్మద్ రెహ్మతుల్లా రెడ్ క్రాస్ సోసిటీ ప్రతిజ్ఞ చేయించి యూనిట్ నమోదు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కు అందించారు. 8 మంది అధ్యాపకులను రెడ్ క్రాస్ వాలంటీర్లు గా ఎంపిక చేసి, శాశ్వత సభ్యత్వం ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త ఎన్‌సీసీ సమన్వయ కర్త డా.హరికిరణ్, ఎన్‌సీసీ సమన్వయ కర్త బి.గణేష్ అవంతి రెడ్ క్రాస్ యూనిట్ సమన్వయకర్త వై.రామకృష్ణ అధ్యాపకులు, 500 మంది విద్యార్థినులు ఏఓ డానియల్ రాజు పాల్గొన్నారు.

పరవాడ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీపీ వెంకట పద్మ

లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో ధర్మారావు ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మా ఇల్లు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక చెల్లిగా అక్కగా అమ్మగా అత్తగా అవ్వగా ఎన్నో పాత్రలు పోషించగల మహిళలు ఈ రోజు పురుషులతో పోటీ పడే స్థాయికి ఎదిగారన్నారు. వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక, వ్యాపార రంగాలు, కలల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. అనంతరం అధికారులు, డ్వాక్రా మహిళలు ఎంపీపీని సన్మానించారు. అలాగే మండలంలోని ఉత్తమ డ్వాక్రా ఓం గణపతి సభ్యులను ఎంపీపీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిఎస్ రాజు, రావాడ సర్పంచ్ మోటారు సన్యాసి నాయుడు, ఏఓ రాంబాబు,ఏపీఎం రంగారావు, డ్వాక్రా విఓఎలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : మహిళలు అందరూ అన్ని రంగాల్లో రాణించాలని ఎల్ పురం

సెక్టార్ సూపర్వైజర్ సత్య శ్రీ అన్నారు. శనివారం ఎల్ పురం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సత్య శ్రీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగతాయారు, ధనలక్ష్మి, భవాని, రాజకుమారి, విజయ కుమారి, అంగన్వాడి ఆయాలు, బాలింతలు పాల్గొన్నారు.

మాకవరపాలెం : మండలం బూరుగుపాలెంలో సర్పంచ్ ఒబ్బులరెడ్డి

వెంకటరమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బూరుగుపాలెం సచివాలయ మహిళా ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ గ్రామపంచాయతీ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాకవరపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను చిరు సత్కరించిన గౌతమి లలిత కళా శిక్షణా కేంద్రం మరియు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాకవరపాలెం మండల శాఖ.

యస్.రాయవరం : మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం ఎస్ .రాయవరం లో వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవం కు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రంగాల్లోనే మహిళలు ప్రథమ స్థానంలో ఉంటున్నారని అన్నారు. విద్యా ఉద్యోగం రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారని గుర్తు చేశారు. మండలంలో ప్రతిభ కనబరిచిన గ్రామ సమైక్య సంఘం సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శివప్రసాద్ వెలుగు సిబ్బంది తాతీలు తదితరులు పాల్గొన్నారు. అడ్డ రోడ్డ లో పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ ప్రజ్ఞ జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ గ్రామ సచివాలయ మహిళా పోలీసులను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో సిఐ ఎల్. రామకృష్ణ, ఎస్సై ఏ .విభూషణరావు తదితరులు పాల్గొన్నారు .

అచ్యుతాపురం : మహిళలు అన్ని రంగాలలో ప్రతిభావంతంగా

పనిచేస్తున్నారని హెరిటేజ్ డెయిరీ రీజనల్ మేనేజర్ పి తులసినాయుడు అన్నారు. మండలంలో కొల్లివానిపాలెం గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ యాజమాన్యం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు , మహిళలు పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : గొలుగొండ పోలీసు స్టేషన్ లో ఎస్ఐ పి రామారావు , సిబ్బంది

కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కానిస్టేబుల్ ని శాలువతో ఘనంగా సత్కరించారు.

పాయకరావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దళిత బహుజన శ్రామిక మహిళా హక్కుల పోరాట దివస్ గా పాటిస్తూ పాయకరావుపేట పరివర్తన నిలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి దళిత బహుజన పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, రిజర్వేషన్ల హక్కుల్ని చట్టబద్ధ చేసిన ఘనత అంబేద్కర్ దే అన్నారు. అసంఘటిత రంగాల్లో వివిధ మహిళ వర్గాల హక్కుల కోసం, సమాన వేతనం, కనీస వేతనం, ప్రసూతి సెలవులు, విద్యా, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ పరిపాలన రంగాలలో మహిళలకు ఇస్తున్న ప్రత్యేకమైన అవకాశాలన్నీ అంబేద్కర్ సాధించినవని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి మహిళలపై అనాదిగా సనాతన వాదుల సృష్టించిన ఆంక్షలకు వ్యతిరేకంగా పురుష సమాజంతో సమానంగా ఉండే విధంగా వివిధ చట్టాల ద్వారా మానవ హక్కులు కల్పించి, పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టి మహిళా రిజర్వేషన్ల, సామాజిక న్యాయం సాధన కోసం తన కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి త్యాగధనుడు బిఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ జీవిత భాగస్వామి అయిన రమాబాయి కృషి, పట్టుదల, త్యాగం మహిళా లోకానికి ఎంతో సేవ చేసినట్టు తెలిపారు. చట్టసభలలో అన్ని రంగాలలో మహిళలు అనుభవిస్తున్న హక్కులన్నీ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క పట్టుదలతో కృషి సాధన అన్నారు. ఆ మహనీయుని మార్గంలో పయనించడం ద్వారానే మహిళా జాతికి అన్ని రంగాలలో సాధికారత విముక్తి వస్తుందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో మహిళలకు రక్షణ లేదని, దళిత మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు, దురాఘాతాలు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు పట్టించుకోవట్లేదని విమర్శించారు. మహిళల కోసం అంబేద్కర్ రూపొందించిన చట్టాలు ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికలలో తల్లికి వందనం అంటూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన పాలకులు మహిళా సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తున్నారని, మహిళ ఆర్థిక జీవన అభివృద్ధి కోసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మెజార్టీ దళిత మహిళలు తమ హక్కుల సాధన కోసం పాలకులపై పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ, పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, బోడపాటి లక్ష్మి, బడుగు అచ్చారావు, చిరుకూరి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : పురుషులతోపాటు, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి

చెందినాడే దేశ ప్రగతి సాధ్యమని ఎంపీడీవో ఉషారాణి అన్నారు.శనివారం ఉమెన్స్ డే సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సభ్యులు(వెలుగు సిబ్బంది) ఆమెను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందిన నాడే భారతదేశ అగ్రదేశాల సరసన నిలుస్తుందని ఆమె అన్నారు.అభివృద్ధి,నేడు పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అగ్రస్థానంలో నిలిచేందుకు పాటుపడాలన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మార్వో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్లని చదివించేందుకు కుటుంబ పెద్దలు ముగ్గు చూపేవారు కాదన్నారు.నేటి పరిస్థితుల దృశ్య,ఆర్థిక పరిస్థితులను బట్టి తమ సంతానం ఎవరైనా చదివి విజ్ఞానవంతులు అయితేనే వారి పురోగతి సాధ్యమని తల్లిదండ్రులు భావిస్తున్నారని అన్నారు.పురుషులతోపాటు,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినాడే దేశ ప్రగతి సాధ్యమని ఆయన అన్నారు.వెలుగు ఏపీఎం వై.బాలరాజు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ కుటుంబ అభివృద్ధితోపాటు, దేశప్రగతికి వెన్నెముకగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వెలుగు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, పలు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పాయకరావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా

పట్టణంలోని హైమ నేత్రాలయం సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వైద్యులు పసగడుగుల శివ రాజ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలను, ఆశా కార్యకర్తలను, అంగన్వాడి కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, నాతవరం తహశీల్దార్ అడపా వేణు గోపాల్, అడపా ప్రకాష్, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.